## ఎర్రబస్సు రాదన్న చోటకు ఎయిర్ బస్సు వచ్చింది

విశాఖపట్నం: 'కొందరు ఎర్రబస్సు రాని ఊరికి విమానాశ్రయం అవసరమా అని అన్నారు. ఉత్తరాంధ్రను తక్కువగా అంచనా వేసి ఇక్కడి ప్రజలను అవమానించిన వాళ్లకి ఈరోజు దిమ్మ తిరిగే సమాధానమే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం. ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్నచోటకి ఎయిర్ బస్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఏకంగా మన నమో వచ్చారు. ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ? అర్థమైందా రాజా..' అంటూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉత్తేజభరితంగా ప్రసంగించారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చిన నమోఎయిర్ పోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావీరుడు అల్లూరి సీతా రామరాజు గారు నడయాడిన గొప్ప నేల ఉత్తరాంధ్ర. ఈ రోజు నుంచి ఈ నేల చరిత్ర, పౌరుషం గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ రోజు కేవలం ఒక ఎయిర్ పోర్ట్ ప్రారంభం మాత్రమే కాదు. మన నమో గారి వికసిత్ భారత్, మన సీబీఎన్ గారి విజన్ కలిసిన రోజు. ఉత్తరాంధ్ర భవిష్యత్తు మారే రోజు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకెళ్లే రోజు. ఈనేలపై స్వాతంత్ర్యం కోసం పోరాడింది అల్లూరి సీతారామ రాజు గారు అయితే ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు ఇచ్చింది మన నమో. రైతుల త్యాగం, కార్మిక కష్టం, మన సీబీఎన్ విజన్‌కు ప్రతిరూపం ఈ విమానాశ్రయం. అల్లూరి సీతా రామరాజు గారికి ఉన్న పట్టుదల, పౌరుషం, దేశ భక్తి నాకు మన నమోలో కనిపిస్తుంది. నమో అంటే ధైర్యం, నమో అంటే విశ్వాసం, నమో అంటే సురక్షిత భారత్. నమో అంటే శత్రువు గుండెల్లో భయం, అభివృద్ధి, పేదల సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా కోరుకునే వారికి ఒకే ఒక సమాధానం నమో.

## ఈ అభివృద్ధి కోసమే 2024 ఎన్నికల్లో తపనపడ్డాను

భోగాపురం:'2024 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి కోసం నేను ఎందుకు తపనపడ్డానంటే దేశ అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరం. ఎర్ర బస్సు రాని చోటకు ఎయిర్ పోర్ట్ కడతారంట అంటూ అభివృద్ధిని అపహాస్యం చేసి, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిన నాయకులకు గట్టిగా సమాధానం చెప్పాలనే కూటమిలో కచ్చితంగా మూడు పార్టీలు ఉండాలని తపనపడ్డాను. 2024 తర్వాత రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు, పలు పరిశ్రమలు రావడానికి ఇది ఓ దారి చూపింది. భోగాపురం ఎయిర్పోర్ట్ లాంటి అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం రావడానికి కారణం అయ్యింది' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. జాతి ఎవరికీ తల వంచదు.. ఈ గుండె దేనికి భయపడదు అని చాటి చెప్పిన మన్యం వీరుడు, మహనీయుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి పేరు పెట్టడం గర్వంగా ఉందన్నారు. భోగాపురంలో నిర్మించిన శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని ప్రసంగించారు. శనివారం ఉదయం గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు చేతుల మీదుగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గారు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది నూతన అధ్యాయం. ఈ రోజు రూ. 17,435 కోట్ల అభివృద్ధి పనులు శ్రీ మోదీ గారి చేతుల మీదుగా ప్రారంభం కావడం గొప్ప విషయం. ఈ పనులు వల్ల రోడ్ల అనుసంధానం మరింత పెరిగుతుంది. ఎనర్జీ సెక్టార్లలో పరిశ్రమలకు అనువైన ఇంధన సరఫరా జరిగి యువతకు మరింతగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఒక దేశం ఎప్పుడూ ప్రకటనలతో అభివృద్ధి చెందదు. మౌలిక సదుపాయాల కల్పన, సౌకర్యాలను మరింత విస్తృతం చేయడం ద్వారా దేశం ప్రగతి ప్రయాణంలో ముందుకు సాగుతుంది. గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి వికసిత్ భారత్, ఆత్మ నిర్భర భారత్ ప్రణాళికల్లో భారత్ ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే గొప్ప దార్శనికత ఉంది. కచ్చితంగా చరిత్ర మనం నిర్మించే కట్టడాలను కాదు ఆ కట్టడాలతో నిర్మించే భవిష్యత్ ను గుర్తు ఉంచుకుంటుంది. అభివృద్ధి బాటలుకూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖపట్నంలో రూ. 2 లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రారంభం చేశారు. ఎన్టిపిసి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రూ. 50 వేల కోట్లతో అమరావతి పనులు, రాయలసీమ అభివృద్ధికి 13,400 కోట్ల రూపాయల ప్రాజెక్టులు రాష్ట్ర నిర్మాణానికి బలమైన పునాదులుగా నిలుస్తాయి. విశాఖలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ద్వారా ప్రజల ఆకాంక్షలు తీరనున్నాయి.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం.. భోగాపురం

భోగాపురం : ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచం వైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత విమానాశ్రయానికి చేరుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి తో కలసి ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. అతిథుల ప్రసంగాల అనంతరం వేదిక పై నుండే భోగాపురంతో పాటు 18వేల కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన లను చేశారు. అనంతరం ప్రారంభోత్సవ వేదికపై అతిథులతో కలసి రామ్మోహన్ నాయుడు భాగస్వామ్యం అయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. ఏడాదికోమారు, పుష్కరానికి ఒకసారి జరిగే వేడుక కాదు ఇది అని.. యుగానికి ఒకసారి జరిగే పండగ అని రామ్మోహన్ నాయుడు అన్నారు. అవకాశాల నిధి.. భోగాపురం విమానాశ్రయం.. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఏవియేషన్ హబ్ గా ఉత్తరాంధ్ర మారిన నేపథ్యంలో మెంటినెన్స్ వ్యవస్థ తో సహా.. అన్ని ఇక్కడ అందుబాటులో ఉండటంతో ప్రపంచం నలుమూలల నుండి విమానాలు ఇక్కడకు వచ్చి చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం భోగాపురం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైల్వే జోన్, విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్ లను అభివృద్ధి చేసిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుందని స్పష్టం చేశారు. తాను కేంద్ర మంత్రి గా బాధ్యత తీసుకున్న తరువాత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో 16కి పైగా విమానాశ్రయాలను ప్రారంభోత్సవం చేసుకున్నామని.. వాటికన్నా ఎక్కువ తృప్తి భోగాపురం విమానాశ్రయం ఇచ్చిందని, 2 లక్షలకు పైగా స్థానిక ప్రజానీకంతో ఘనంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం అనంతరం ప్రధాని ప్రసంగానికి సైతం తెలుగు అనువాదాన్ని రామ్మోహన్ నాయుడు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట మంత్రులు, జిఎంఆర్ ప్రతినిధులు, అధికారులు, విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.

## ఈ అభివృద్ధి కోసమే 2024 ఎన్నికల్లో తపనపడ్డాను

భోగాపురం:'2024 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి కోసం నేను ఎందుకు తపనపడ్డానంటే దేశ అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరం. ఎర్ర బస్సు రాని చోటకు ఎయిర్ పోర్ట్ కడతారంట అంటూ అభివృద్ధిని అపహాస్యం చేసి, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిన నాయకులకు గట్టిగా సమాధానం చెప్పాలనే కూటమిలో కచ్చితంగా మూడు పార్టీలు ఉండాలని తపనపడ్డాను. 2024 తర్వాత రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు, పలు పరిశ్రమలు రావడానికి ఇది ఓ దారి చూపింది. భోగాపురం ఎయిర్పోర్ట్ లాంటి అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం రావడానికి కారణం అయ్యింది' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. జాతి ఎవరికీ తల వంచదు.. ఈ గుండె దేనికి భయపడదు అని చాటి చెప్పిన మన్యం వీరుడు, మహనీయుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి పేరు పెట్టడం
గర్వంగా ఉందన్నారు. భోగాపురంలో నిర్మించిన శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని ప్రసంగించారు. శనివారం ఉదయం గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు చేతుల మీదుగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గారు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది నూతన అధ్యాయం. ఈ రోజు రూ. 17,435 కోట్ల అభివృద్ధి పనులు శ్రీ మోదీ గారి చేతుల మీదుగా ప్రారంభం కావడం గొప్ప విషయం. ఈ పనులు వల్ల రోడ్ల అనుసంధానం మరింత పెరిగుతుంది. ఎనర్జీ సెక్టార్లలో పరిశ్రమలకు అనువైన ఇంధన సరఫరా జరిగి యువతకు మరింతగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఒక దేశం ఎప్పుడూ ప్రకటనలతో అభివృద్ధి చెందదు.

## పాణం కోసం 5,839 మంది ఎదురుచూపు!

అమరావతి: రాష్ట్రంలో అవయవ మార్పిడి కోసం వేలాది మంది ప్రాణాలతో పోరాడుతున్నారు. జీవన్‌దాన్ తాజా గణాంకాల ప్రకారం 2026 జూలై 1 నాటికి మొత్తం 5,839 మంది వివిధ అవయవాల కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మూత్రపిండాలు, కాలేయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వారికి బ్రెయిన్ డెడ్ (మెదడు మరణం)చెందిన వ్యక్తుల కుటుంబాలు తీసుకునే అవయవదాన నిర్ణయమే కొత్త జీవితం ప్రసాదిస్తోంది. రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతుండటంతో అవయవ మార్పిడి సేవలు కూడా విస్తరిస్తున్నాయి. గత ఏడాది 93 మంది బ్రెయిన్ డెడ్ దాతల ద్వారా ఏకంగా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగి జీవన్‌దాన్ చరిత్రలో కొత్త మైలురాయిగా నిలిచాయి. వైజాగ్ లో అవయవ దానంపై జీవన్ దా న్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పాల్గొననున్నారు రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2023లో 41 మంది దాతలు నమోదు కాగా, 2024లో 66 మందికి, 2025లో రికార్డు స్థాయిలో ×93 మందికి×చేరింది. ఈ ఏడాది జూలై 24 నాటికే 56 మంది దాతలు నమోదయ్యారు. ఈ పురోగతితో బ్రెయిన్ డెడ్ అవయవదానంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఆరో స్థానం సాధించింది. గతంలో కేవలం మూడు ఆసుపత్రుల్లో మాత్రమే అవయవ మార్పిడి సేవలు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి పెరిగింది.గతంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకే ఎక్కువగా పరిమితమైన ఈ సేవలు ఇప్పుడు విజయవాడ, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలకు విస్తరించాయి. ముఖ్యంగా విజయవాడ పరిధిలో బ్రెయిన్ డెడ్ దాతల నుంచి జరిగిన మూత్రపిండ మార్పిడులు 2024లో ఎనిమిది మాత్రమే ఉండగా, 2025లో 42కు పెరిగాయి. జీవన్‌దాన్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న వారిలో అత్యధికంగా మూత్రపిండాల కోసం ఎదురుచూస్తున్నవారే ఉన్నారు.మూత్రపిండాలు× 3,715 మందికాలేయం 2,009 మందిగుండె 96 మందిఊపిరితిత్తులు 15 మందిక్లోమగ్రంథి 4 మందిబ్లడ్ గ్రూపుల వారీగా చూస్తే ఓ' గ్రూప్‌కు చెందిన 2,600 మంది, 'బి' గ్రూప్ 1,721 మంది, 'ఏ' గ్రూప్ 1,179 మంది×, 'ఏబి' గ్రూప్ 339 మంది అవయవాల కోసం ఎదురుచూస్తున్నారు. జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కుటుంబం అవయవదానంపై చర్చించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

# భద్రాచలం వద్ద నిలకడగా గోదావరి

### 56 అడుగులకు చేరిన నీటిమట్టం.. అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్1: భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా ఉంది. శనివారం ఉదయం 11 గంటల నుంచి 56 అడుగుల వద్ద నిలకడగా ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. నీటిమట్టం స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల్లోని రహదారుల పైకి వరద నీరు చేరాయి. దీంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, వి.ఆర్ పురం, వేలేరుపాడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది. దాదాపు 15,84,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం గోదావరి వరదలపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలంలోకి వరద నీరు రాకుండా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి వరదలపై ఉన్నతాధికారుల తో ఎప్పటికప్పుడు పరిస్థితిని మంత్రి సమీక్షించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

ఇకపోతే భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి, రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 50 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం శనివారం ఉదయానికి 55.1 అడుగులకు పెరిగింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. భద్రాచలం-వెంకటాపురం మార్గంలో రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇక, చర్ల మండలం వీరాపురం ఇసుక ర్యాంపును గోదావరి వరద చుట్టుముట్టింది. అక్కడి గోదావరి పాయలోని ఇసుక ర్యాంపులో లారీ డ్రైవర్లతోపాటు 46 మంది ర్యాంపు సిబ్బంది చుక్కుకుపోయారు. లారీలు కూడా అందులోనే ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు.. రెస్క్యూ బృందాలను రంగంలోకి దింపారు. ఆ బృంద సభ్యులు యంత్రాలు, తెప్పలపై వెళ్లి ర్యాంపు సిబ్బందిని, డ్రైవర్లను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే, ర్యాంపు సిబ్బందిని రక్షించేందుకు తెప్పపై వెళ్తున్న చర్ల సీఐ రాజువర్మకు తృటిలో ప్రమాదం తప్పింది.



వరదలో కొద్దిదూరం వెళ్లాక తెప్ప తిరబడింది. దీంతో సీఐ చాకచక్యంగా అదే తెప్పను పట్టుకొని సురక్షితంగా ఒడ్డుకు చేరారు. అయితే, గోదావరి వరదల నేపథ్యంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బలగాలను ఉన్నతాధికారులు రంగంలోకి దింపారు. భద్రాద్రి కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సహా ఇతర ఉన్నతాధికారులందరూ భద్రాచలంలోనే ఉండి వరద ఉధృతిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పరీవాహకంలో ఉన్న పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో 49 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. గోదావరి వరదల కారణంగా భద్రాచలం-వెంకటాపురం మార్గంలో వివిధ గ్రామాల్లోకి, రహదారులపైకి వరద నీరు చేరింది. దీంతో ఆయా ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. పలు గ్రామాల్లో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సేవలందిస్తున్నాయి.




# ఎర్రబస్సు కాదు.. ఎయిర్ బస్సులు వాలుతాయ్

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్ .. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చారన్న లోకేశ్

విజయనగరం,ఆగస్ట్1:ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర విమాన యానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ... యువతకు ఉద్యోగావకాశాలు పెరగబోతున్నాయన్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ సింహద్వారమని చెప్పుకొచ్చారు. ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం మారనుందని తెలిపారు. ఎర్రబస్సు కూడా తిరగని ప్రాంతమని కొందరు హేళన చేశారని కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కళ్లు తెరిచి చూడండి.. ఎయిర్‌బస్సు తిరిగే ప్రాంతమైంది' అని తెలిపారు. ఉత్తరాంధ్రలో ప్రతి ఇంటి పండుగ ఇది అని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి పేరు ప్రపంచం మొత్తం మార్మోగుతోందని తెలిపారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ప్రధాని మోదీది అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మోదీ. సీఎం చంద్రబాబు నాయకత్వంలో విజన్ 2047, ప్రధాని మోదీ సారథ్యంలో వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం అని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెక్కలిచ్చారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి నడిచిన ప్రాంతం.. ఉత్తరాంధ్ర. ఈ విమానాశ్రయం ఏపీకి పవర్ ఇంజిన్‌గా మారుతుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం కాబోతోంది. ఏపీ అభివృద్ధికి మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారు. నమో సహకారంతోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సహజవనరులు సమృద్ధిగా ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర. ఈ ప్రాంతం నుంచి వలసలు తగ్గుతాయి. ఎర్రబస్సు రాదన్నచోట ఎయిర్‌పోర్టు వచ్చింది.. మన ప్రధాని మోదీ వచ్చారు. శరవేగంగా విమానాశ్రయం నిర్మించిన జీఎంఆర్‌కు అభినందనలు' అని లోకేశ్ తెలిపారు.

# క్షమాపణలు కాదు...కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

### మోడీ క్షమాపణలపై అభిజిత్ దీప్కే ప్రశ్నలు

న్యూఢిల్లీ,ఆగస్ట్: విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రీల్‌లో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా?' అంటూ ఆయన సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా?' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన



ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది (ఏజీని బిజీస ఓజీనిబిజీస ఔసనీబి౹బబి). తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమా పణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. కాగా, నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# అమరవీరుల ఆశయాలకు తూట్లు పొడిచే అరాచకాలను అడ్డుకోవాలి..

కలకోవలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వర్ధంతి సభలో సీపీఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు..
75 ఏళ్లుగా ఎర్రజెండా ప్రజల పక్షాన పోరాటం -- గ్రామంలో అక్రమాలు, రైతులపై దౌర్జన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు 01**



మునగాల:మండలంలోని కలకోవ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు అమరులైన అమరవీరుల వర్ధంతి సభ శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.
ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలు, ఆశయాలను నేటి తరానికి చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మునగాల పరగణ తొలి అమరుడు సీమ గురవయ్య భూమి, భుక్తి, పేదల విముక్తి కోసం జమీందారులు, జాగీర్దారులకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాట కాలంలో మొత్తం 36 మంది అమరులయ్యారని పేర్కొన్నారు.కేశబోయిన ముత్తయ్య నాయకత్వంలో కమ్యూనిస్టు ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో బలపడిందని, ఆయన అనేక మంది కార్యకర్తలను తీర్చిదిద్దారని తెలిపారు. అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ సురభి వీరయ్య, పల్లె వీరయ్య, ముదిగొండ వీరయ్య, కందిబండ సత్యమయ్య, మండవ చిన్న రామచంద్రయ్య తదితరుల స్ఫూర్తితో నేటికీ కలకోవ గ్రామ ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు.
గత 75 ఏళ్లుగా ఎర్రజెండా నాయకత్వంలో గ్రామంలో ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని, గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. అమరవీరుల ఆశయాలకు విరుద్ధంగా గ్రామంలో అరాచకాలు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను సహించబోమని హెచ్చరించారు.
కొంతమంది వ్యక్తులు గ్రామంలో అక్రమాలకు పాల్పడుతూ రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.
చెరువులో అక్రమంగా బావి తవ్వడం, సాగునీటిని మళ్లించడం, గ్రామ ప్రజలపై ఒత్తిడి తేవడం, ప్రజాప్రతినిధులపై కేసులు పెట్టడం వంటి చర్యలపై సంబంధిత అధికారులు, పోలీసులు తక్షణమే స్పందించాలని కోరారు. గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడుతూ అభివృద్ధి కొనసాగినప్పుడే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.
ఈసమావేశంలో జిల్లా నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం, మండల నాయకులు చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, గ్రామసర్పంచ్,మండవ వెంకటాద్రి, వీరబోయిన వెంకన్న, బ్రహ్మం, కృష్ణారెడ్డి, జగన్నాధపురం గ్రామశాఖ కార్యదర్శి సైదులు, ముకుందాపురం శాఖకార్యదర్శి నాగరాజు, కలకోవ సీపీఎం గ్రామశాఖకమిటీ కన్వీనర్ సురభి వెంకటనారాయణ, శాఖకార్యదర్శులు కుంభజడ వెంకట కోటమ్మ, కాసాని ముత్తయ్య, పడిసిరి నరసింహారావు, మండవ శ్రీను, వార్డు సభ్యులు చిర్రా వెంకన్న, తిప్పని నవ్య, మండవ చంద్రమ్మ, మామిడి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ స్కాలర్ హైస్కూల్లో విద్యార్థుల నుండి అడ్మిషన్ పేరుతో వసూలు చేసిన రూపాయలను తిరిగి ఇవ్వాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక లిటిల్ స్కాలర్ పాఠశాలలలో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. అనంతరం పుస్తకాలతో కూడిన గదిని సీజ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ స్కాలర్ యాజమాన్యం విద్యార్థుల నుండి అడ్మిషన్ ఫీజుల పేరిట ఒక్కో విద్యార్థి నుండి నాలుగు వేల రూపాయలు మొత్తంగా సుమారు ఆరు లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని వెంటనే వాటిని విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫీజుల విషయంలో ఎవరైనా అడిగితే ప్రిన్సిపల్ స్వాతిప్రియ దురుసుగా ప్రవర్తిస్తుందని మొత్తం డీఈఓ ఆదేశాలతోనే అన్ని రకాల ఫీజులు వసూలు చేస్తున్నామని చెప్తుందని ఇది విద్యాశాఖ అధికారులకే తెలియాలని లేదా అధికారులు ఈ పాఠశాలతో కుమ్మక్కయ్యారా అని ప్రశ్నించారు, దురుసుగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ ని వెంటనే తొలగించాలని అన్నారు. అదేవిధంగా గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా 50 వేల నుండి 60 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. కానీ సరైన సదుపాయాలు ఆటస్థలం మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదని అన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన టీచింగ్ సిబ్బంది కాకుండా ఇంటర్ డిగ్రీ పాస్ అయిన విద్యార్థులతో చదువు చెప్పిస్తున్నారని అయినా విద్యాశాఖ అధికారులు ఇటువైపు చూడకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పలు డిమాండ్లను పాఠశాల యాజమాన్యం పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిఇఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బివిఎం జిల్లా అధ్యక్షులు జీవియం విట్టల్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు చరణ్, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్, బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మ సురేష్, జివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, విద్యార్థి సంఘాల నాయకులు నితిన్, అర్బస్, బుల్లెట్ సాయినాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన డబల్ బెడ్ రూమ్ గృహ సముదాయ వాసులు

**డబల్ బెడ్ రూమ్ గృహ సముదాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా**
**167 వ జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా**
**రెండు గంటలు రోడ్డుపై ధర్నా**
**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు**
**డబల్ బెడ్ రూమ్ గృహ నిర్వాసితులను దేవరకొండ మున్సిపల్ లో చేర్చాలని డిమాండ్**

**దేవరకొండ నీలగిరి వార్త**



కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ గృహ నిర్వాసితులు మిషన్ భగీరథ మంచినీరు అందడం లేదని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా చెడిపోయిందని పలు సమస్యలను చూపిస్తూ శనివారం మహిళలు కాలనీవాసులు 167 వ జాతీయ రహదారిపై శనివారం ధర్నా నిర్వహించారు. ఖాళీ బిందెలతో కొందరు మహిళలు రోడ్డుపైకి రాగా తమ గృహ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని అధికారులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ఇండ్లలోకి పంపించారే తప్ప మౌలిక సదుపాయాలు కల్పించలేదని మహిళలు ఆగ్రహంతో ఆవేదనను వెల్లబుచ్చారు. మిషన్ భగీరథ నీరు రాక చాలా రోజులవుతుందా అని దీంతో నీటి కష్టాలు తీర్చే నాధుడు లేదని వాపోయాడు తాము కొండ భీమన్న పెల్లి గ్రామపంచాయతీలోకి వస్తామని మునిసిపల్ అధికారులు అంటున్నారని తెలిపారు. తమ సమస్యను పట్టించుకోవాలని ఆర్డిఓ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందించిన సమస్యలను పరిష్కరిస్తాలేరని తెలిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి సిఐ వెంకట్ రెడ్డి, తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. నిరసనకారులతో మాట్లాడి తాగునీటి సమస్యపై డ్రైనేజీ సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు ధర్నా విరమించారు .రెండు గంటల పాటు నిరంతరాయంగా రోడ్డుపై భేటాయించడంతో 167 వ జాతీయ రహదారి వెంట వందలాది వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ డబల్ బెడ్ రూమ్ లలో నెలకొన్న సమస్యలను చూసి పరిష్కరించాలని తెలిపారు.

## అప్పుల బాధలు తాళలేక యువకుడు బలవన్మరణం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



అప్పుల బాధలు తాళలేక యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన శుక్రవారం కామారెడ్డిలో చోటుచేసుకుంది. బాన్సువాడకు చెందిన పోలీసులు.. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ కు చెందిన గతక రాజు (30), ఆరేళ్లుగా హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ గేమ్ టెక్నాలజీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. రెండేళ్ల క్రితం తండ్రి గంగాధర్‌కు పక్షవాతం రావడంతో చికిత్స కోసం దాదాపు రూ.15 లక్షల వరకు ఖర్చు చేశారు. ఆ డబ్బును బంధువుల వద్ద అప్పుగా తీసుకున్నారు. అప్పు తీర్చలేకపోతున్నానన్న మానసిక ఒత్తిడితో రాజు చాలాకాలంగా బాధపడుతున్నాడని కుటుంబ సభ్యులు చెప్పారు. గురువారం ఉదయం 10:20 గంటలకు కామారెడ్డి రైల్వే స్టేషన్ మూడో ప్లాట్‌ఫాం వద్ద రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా రాజుకు వివాహం కాలేదని, ఇంటి బాధ్యతలన్నీ అతడే చూసుకునేవాడని తల్లి లక్ష్మి, అన్న శరత్ కన్నీటి పర్యంతమయ్యారు.

## దొమ్మేరు నుండి వాడపల్లి భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు: భక్తుల సౌకర్యార్థం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామం నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు.దొమ్మేరుకు చెందిన వైఎస్ఆర్సీపీ స్టేట్ ట్రేడ్ వింగ్ కార్యదర్శి మరియు రాధా–రంగా మిత్రమండలి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొమ్మన మణిబాబు ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా ప్రతి శనివారం భక్తులు ఉచితంగా వాడపల్లికి ప్రయాణించవచ్చు. ఈ శనివారం మహిళా భక్తులు దొమ్మేరు నుండి ఈ ఉచిత బస్సులో తరలివెళ్లి వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.
నిర్వాహకులు కొమ్మన మణిబాబు మాట్లాడుతూ:"ఈ ఏడాది జూన్ నుండి భక్తుల సౌకర్యం కోసం ఈ ఉచిత బస్సును ఏర్పాటు చేస్తున్నాము. భవిష్యత్తులో కూడా శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే ప్రతి ఒక్కరికీ ఈ బస్సు సౌకర్యాన్ని నిరంతరం కొనసాగిస్తాము. అంతేకాకుండా, స్వామివారి దర్శనానికి వెళ్లిన భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాన్ని కూడా అందజేస్తాము" అని తెలిపారు.
భక్తుల సౌకర్యార్థం ప్రతి శనివారం ఉచిత ప్రయాణంతో పాటు ప్రసాద వితరణ కూడా చేస్తుండటంతో స్థానిక ప్రజలు, మహిళా భక్తులు కొమ్మన మణిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శిధిలావస్థకు చేరిన ప్రాథమిక పాఠశాల పురాతన భవనం కూల్చివేత పనులు ప్రారంభించిన ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ "గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 01**



మునగాల :మండలపరిధిలోని కలకోవ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాత భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థుల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారుల అనుమతులతో శనివారం భవనాన్ని కూల్చేందుకు జెసిబి సాయంతో పనులను ప్రారంభించారు,ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి.ఈసందర్భంగావారు మాట్లాడుతూ,శిధిలావస్థకు చేరిన పాఠశాల భవనం విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రమాదకరంగా మారిందని, అందువల్ల ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో భవనాన్ని కూల్చివేశామని తెలిపారు. త్వరలోనే విద్యార్థులకు మెరుగైన వసతులతో నూతన పాఠశాల భవనం నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆగష్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్సవాలు నిర్వహణ

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ఆగష్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్సవాలను ఆగష్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్సవాలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సంవత్సరం తల్లి పాల వారోత్సవాల యొక్క నేపథ్యం "స్టస్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు -- ఫలితాలనిస్తున్న చర్యలను మరింత బలోపేతం చేయడం" తో తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పాలిచ్చే తల్లులకు అవసరమైన మద్దతు అందించడం, అనుబంధ పోషకహార పద్దతులను మెరుగు పరచడం, గృహ సందర్శన ద్వారా అవగాహన వంటి కార్యక్రమాలను అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రసవం అయిన వెంటనే పసుపు రంగులో వచ్చే ముర్రు పాలు అత్యంత పుష్టికరమైనవని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు మాత్రమే పట్టే విదంగా కుటుంబ సభ్యులు బాధ్యత తెసుకోవాలని, బిడ్డ యవసు 6 నెలలు వచ్చే వరకు కేవలం తల్లి పాలే పట్టాలని, తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా అని, తల్లి పాలు బిడ్డను విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి కాపాడతాయి అని, బిడ్డకు తల్లి పాలు తాగించడం వల్ల తల్లులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని అలాగే తల్లి బిడ్డల మద్య ప్రేమ అప్యయత పెరుగుతాయి అని అనేక అంశాల గురుంచి గర్భిణి, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## పుట్టిన పిల్లలకు గంటలోపూ తల్లిపాలు ఇవ్వాలి.. సూపర్ వైజర్ సుమిత్రమ్మ

**మంత్రాలయం, ఆగస్ట్ 1నీలగిరి వార్త**



మంత్రాలయం:ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేదీ నుండి 7 వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
మంత్రాలయం అంగన్వాడి సెంటర్లో సూపర్ వైజర్ సుమిత్ర,హెల్త్ సూపర్ వైజర్ భారతి ఆధ్వర్యంలో చిన్నపిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.అనంతరం సుమిత్రమ్మ మాట్లాడుతూ పుట్టిన గంటలోపూ తల్లిపాలు ఇవ్వాలని,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలనీ,నీళ్లు, ఇతర ఆహారం అవసరం లేదనీ తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పోషణ, రోగనిరోధక శక్తిని ఇస్తాయి.ఆరు నెలల తర్వాత మెత్తని కుటుంబ ఆహారం, రాగి, పప్పులు, గుడ్డు, పెరుగు, పండ్లు ఇవ్వాలి. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలి. చిప్స్, బిస్కెట్లు, శీతల పానీయాలు, చక్కెర వంటివి రెండు సంవత్సరాల వరకు ఇవ్వొద్దనీ,ఉద్యోగం చేసే తల్లులు పాలు పిండి శుభ్రంగా నిల్వ చేసి కప్పు చెంచాతో ఇవ్వవచ్చునని తెలిపారు.తల్లిపాల వల్ల శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లికి గర్భాశయ సంకోచన, బరువు నియంత్రణకు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్వేత, స్వప్న, కళ్యాణి, భీమేశ్వరి, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పెండ్యాల అనిల్ కుమార్ నియామకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మాదిగ లాయర్స్ ఫెడరేషన్ (మీఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా న్యాయవాది పెండ్యాల అనిల్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని విద్యుత్ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమక్షంలో కొత్త కమిటీలను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వి.వి. రత్నం, రాష్ట్ర అధ్యక్షుడు వీరేష్, బార్ కౌన్సిల్ సభ్యుడు బైరపాక జయకర్, సీనియర్ న్యాయవాదులు కొంగర పూర్ణచందర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన పెండ్యాల అనిల్ కుమార్, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనల మేరకు సంస్థ బలోపేతానికి, న్యాయవాదుల సంక్షేమం మరియు అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి న్యాయవాదికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తుంగభద్ర హై స్కూల్ లో అవేర్నెస్ ప్రోగ్రామ్...

**మంత్రాలయం,ఆగస్ట్ 1 నీలగిరి వార్త**



మంత్రాలయం:కర్నూల్ జిల్లా పోలీస్ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శనివారం రోజున మాధవరం ఎస్సై వై.విజయ్ కుమార్ తన సిబ్బంది తో కలసి తుంగభద్ర హై స్కూల్ లో అవేర్నెస్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్న పిల్లలపై మరియు మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్ గురించి వాటికి వున్న శిక్షల గురించి, తెలియజేశారు.బాల్య వివాహాలు చేయరాదు.అలా చేస్తే ప్రోహిబిషన్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ కిందకింద కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడునని
రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి,మైనర్ లు వాహనాలు నడుపరాదని,మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ అలా చేస్తే చట్ట ప్రకారం జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుననీ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవీకరించిన కామారెడ్డి ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

# రేషన్ వినియోగదారులకు చేరువగా రేషన్ దుకాణాలు

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే సన్న బియ్యం వినియోగదారులకు మరింత చేరువ అయ్యేందుకు నూతన రేషన్ షాపులను మంజూరు జరిగిందని దేవరకొండ మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని గాంధీ బజార్లో షాప్ నెంబర్ 7 రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ కోట పవన్ అభినందిస్తూ వినియోగదారులకు మరింత సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి రైస్, మాజీ ఎంపీటీసీ పొన్నబోయిన సైదులు, కౌన్సిలర్లు ఎండి రైస్, పులిజాల భవాని జానీ, గాజుల సావిత్రి మురళి, కో ఆప్షన్ సభ్యులు గార్లపాటి దామోదర్, బత్తుల అమర్, బాల గణేష్, కర్నాటి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

**ట్రాఫిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




కామారెడ్డి పట్టణంలోని ట్రాఫిక్ అవుట్‌పోస్ట్ భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి, ప్రజలకు మరింత అనుకూలంగా నవీకరించిన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ శనివారం ప్రారంభించారు. పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీ, ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను మరింత మెరుగుపరిచారు.
ఈ సందర్భంగా కామారెడ్డి ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ ని జిల్లా ఎస్పీ స్వయంగా ఆయన విధి నిర్వహణ స్థానంలో కూర్చోబెట్టి అభినందించారు. ట్రాఫిక్ నిర్వహణలో క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం, వేగవంతమైన స్పందనతో విధులు నిర్వహించాలని సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌కు అవసరమైన పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. రహదారులపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసులు చట్టాలను అమలు చేయడమే కాకుండా ప్రజలకు సేవలందించే బాధ్యతను కూడా నిర్వర్తించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలలు, వాణిజ్య కేంద్రాలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి కారణమవుతుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్ ను ఉల్లంఘించడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.
ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు, పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ట్రాఫిక్ క్రమశిక్షణతోనే ప్రమాదాలను తగ్గించి సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. "ట్రాఫిక్ నియమాలు పాటించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాదు... మీ కుటుంబం కోసం, మీ ప్రాణాల కోసం తీసుకునే ఉత్తమ నిర్ణయం. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలి." అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో కార్మికులను ఆదుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు ఎండి. జానీబాబా**

**దేవరకొండ నీలగిరి వార్త**



ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించి ఆటో కార్మికులను మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు ఎండి. జానీబాబా ఆరోపించారు. శనివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రయాణికులు తగ్గిపోవడంతో ఆదాయం లేక బ్యాంకు రుణాల కిస్తీలు చెల్లించలేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆర్థిక భారంతో కుటుంబాలను పోషించడం కూడా కష్టంగా మారిందని, కొంతమంది ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా మాట తప్పడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల హామీలను అమలు చేసి ఆటో కార్మికులకు ప్రకటించిన రూ.12,000 వార్షిక భృతి అందించాలని, వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన లేదా ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సూక్య నాయక్, ఇసుబ్, చందు, పాండు, బొజ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పంట మార్పిడే వర్షాభావానికి పరిష్కారం..

**కలకోవ గ్రామంలో కళాకారులతో రైతులకు అవగాహన..**
**ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని సూచన..**

**మునగాల,ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 01**

మునగాల:ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశమున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించి, తక్కువ నీటి అవసరమయ్యే పంటలు, వానాకాల పంటలు, ఆకుకూరలు,కూరగాయల సాగుకు ప్రాధాన్యం ఇస్తే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. జిల్లాకలెక్టర్ ఆదేశాలు, జిల్లా సమాచార--పౌర సంబంధాల శాఖ సమన్వయంతో మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించి, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.
అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై, పరిసరాల పరిశుభ్రత, గంజాయి--డ్రగ్స్ నిర్మూలన, సామాజిక బాధ్యతలపై కళాకారుల ద్వారాగ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మునగాల ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, ఉపసర్పంచ్అమరగాని వీరభద్రంగౌడ్, గ్రామపం చాయతీకార్యదర్శి కిన్నెర వీరబాబు, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్, టీం లీడర్ ఘంటా భిక్షపతి, జిల్లాప్రధానకార్యదర్శి పల్లెల రాము, గడ్డం ఉదయ్, పల్లెల లక్ష్మణ్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల,కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, నెమ్మది స్రవంతి,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మందమర్రిలో 106శాతం బొగ్గు ఉత్పత్తి - ఎన్.రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**




మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జూలై నెలలో బొగ్గు ఉత్పత్తిలో 106 శాతం, ఓవర్ బర్డెన్ (ఓ.బీ) తొలగింపులో 105 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తెలిపారు. ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాధాకృష్ణ మాట్లాడారు. ఏరియాలోని కేకే--05, కేకే ఓసీ గనులు 100 శాతం ఉత్పత్తి సాధించాయని, ఇందుకు కృషి చేసిన ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులను అభినందించారు. భూగర్భ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరు వల్ల ఉత్పత్తి పై ప్రభావం పడుతోందని, యూనియన్ నాయకులతో సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పూర్తి స్థాయి ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ప్రతి నెలా వెల్ఫేర్, పర్సనల్ అధికారులతో సమీక్షలు నిర్వహించి పెన్షన్, క్యాంటీన్ తదితర సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఫైనాన్స్ విభాగంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేసినట్లు వెల్లడించారు. ఇటీవల గాలివానలతో నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను వర్క్‌షాప్ సిబ్బంది వేగంగా పునరుద్ధరించారని, భారీ వర్షాలతో రహదారుల పై కూలిన చెట్లను రెస్క్యూ బృందం తొలగించి రాకపోకలను పునరుద్ధరించిందని తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణంలో వర్షాల కారణంగా ఇళ్లు దెబ్బతిన్న బాధితుల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాసిపేట గనుల రహదారి ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో భారీ ఎత్తున మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ (ఈఅండ్ఎం) బాలాజీ భగవతీ జా, డీజీఎం (పర్సనల్) అశోక్, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాంపురలో నూతన రేషన్ దుకాణం ప్రారంభం

## వినియోగదారులకు మెరుగైన సేవలు

**దేవరకొండ నీలగిరి వార్త**



ప్రజా పంపిణీ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తూ ప్రభుత్వం మరొక ముందడుగు వేసిందని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. వినియోగదారులకు చేరువ కావడం కోసం శనివారం ఇస్లాం పురలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద17 వ, రేషన్ దుకాణాన్ని డీలర్ ఉమెర్ పట్టణ ప్రజా ప్రతినిధులు వార్డు రేషన్ వినియోగదారులు ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రేషన్ వినియోగదారులకు మరింత సౌకర్యంగా రేషన్ పొందేందుకు వార్డులోనే నూతన దుకాణాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ చొరవఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 4 వ వార్డ్ కౌన్సిలర్ ఎండి రైస్ మాజీ ఎంపీటీసీ పొన్నెబోయిన సైదులు, కౌన్సిలర్లు పులిజాల భవాని జానీ, ఎస్.కె నవీద్, గాజుల సావిత్రి మురళి, వైయస్ కరుణాకర్, బత్తుల అమర్, కుంచకూరి మధు, అజిమొద్దీన్, సుభాష్ , మత పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలో బిఆర్ఎస్ పార్టీ మండలంలో నిరాహార దీక్ష

**నవాబుపేట మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతమొ ల్ల దయాకర్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**



నవాబుపేట్ మండలంలో రోడ్లపై రోడ్ల మరమ్మతు కోసం నిరాహార దీక్ష త్వరలో చేయడానికి బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం త్వరలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రధాన రహదారులు దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే రైతులకు యూరియా ఎరువుల కొరత లేకుండా తగినంత నిల్వలు అందుబాటులో ఉంచాలని అధిక ధరలకు ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు అదే విధంగా రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గంతో కలిసి త్వరలో నిరాహారదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన ప్రకటించారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించలేకపోవడం లేదని ఆరోపిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలో నిరాహార దీక్ష చేపట్టినట్లు మండల అధ్యక్షుడు తెలిపారు ఈ సందర్భంగా రోడ్ల దుస్థితి రైతులకు యూరియా కొరత అధిక ధరలకు ఎరువులు విక్రయ సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తగిన చర్యలు తీసుకోలేదని అన్నారు ఈ సమస్య పరిష్కారం కోసం శాంతియుతంగా నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి తెలిపారు.

## భూ రాబందులతో మా పోరాటం - ఆదివాసీ సంఘాలు..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: మందమర్రి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 350లోని 2.10 ఎకరాలలోని ఇందు గార్డెన్స్ ఇతర నిర్మాణాలను ప్రభుత్వం అధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మందమర్రి మండల తహశీల్దార్ లకు ఉట్నూర్ ఐ.టి.డి.ఏ పీ.ఓ మందా మకరందు అధికారి తీర్పు జారీ చేశారు. గడిచిన పది సంవత్సరాల కాలంగా పోరాటం చేస్తున్న ఆదివాసీ నాయకపోడ్ సంఘం నాయకులు, తుడుందెబ్బ నాయకులు శనివారం తీర్పు పత్రాలను మందమర్రి మండల తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మకు అందజేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా తాము చేస్తున్న పోరాటం కారణంగా అక్రమంగా నిర్మించిన ఇందు గార్డెన్ని ప్రభుత్వం అధీనంలోకి తీసుకోవాలని తీర్పు రావడం జరిగింది అన్నారు. ఐటిడిఏ పీఓ తీర్పు ఆదివాసీల నమ్మకాన్ని నిలబెట్టిందని అన్నారు. తమ పై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని దశాబ్దాలుగా ఇక్కడే నివాసం ఉంటున్న లేదా ఇళ్లు నిర్మించుకున్న వారితో తమకు ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. గిరిజనుల భూములను కబ్జాలు చేయడం మాయమాటలు చెప్పి సొంతం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులతో తాము పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఆంగ్లేయులు, నిజాం ప్రభువులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు చేసిన క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక భూ వ్యాపారుల ముఠాగా ఏర్పడి జాతీయ ద్రోహానికి పాల్పడ్డారని అలాంటి వారి పై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంలో తమ పై అసభ్యంగా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తుల పై ఎస్సీ.ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో నాయకపోడ్ హక్కుల సంఘం నాయకులు, తుడుందెబ్బ నాయకులు గంజి రాజన్న, గంట సత్యం, అరుణ్ కుమార్, పృధ్వీరాజ్, రాజేష్, రమణ, జంగు, హనుమంత్ రావు, అనంత్ రావు, ప్రభాకర్, గణపతి, శ్రీకాంత్, తిరుపతి, పాయం జంగు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ప్రధాన అజెండా..

**మహిళా సంక్షేమం, పరిశుభ్రత, హరితాభివృద్ధికి పెద్దపీట -- గ్రామసభలో 2026--27 బడ్జెట్‌కు ఆమోదంసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ..**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 01**




మునగాల:గ్రామాభివృద్ధే లక్ష్యంగా నర్సింహాపురం గ్రామపంచాయతీ ముందుకు సాగుతోందని గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామపంచాయతీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే నిధులతో పాటు సొంత ఆదాయ వనరులను అంచనా వేసి బడ్జెట్‌ను రూపొందించారు. పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (ప్రాూ×) ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని, తక్కువ స్కోరు నమోదైన ఉమెన్ ఫ్రెండ్లీ, క్లీన్ అండ్ గ్రీన్ అంశాలకు ఈసారి అధిక నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. గ్రామంలోని ప్రతికుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందేలా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పనులకు మరింత ప్రాధాన్యత ఇచ్చి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి అవకాశాలుకల్పిస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో మహిళలు, యువత, రైతులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామసభలో వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా, పచ్చిపాల అశ్విని, వీరబోయిన నరేష్, పంచాయతీకార్యదర్శి బాలరాజు,వివిధశాఖల అధికారులు,అంగన్‌వాడీ, వైద్య, విద్యుత్ శాఖల సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళలు, రైతులు, యువత, గ్రామపెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నవాబు పేట్ మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గోపాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన

**తెలంగాణ రాష్ట్ర ముదిరాజుల కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్**



**చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్**

నవాబు పేట్ మండల ఉప సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోపాలకృష్ణకు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేనా బీమ్ భరత్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా గోపాలకృష్ణను శాలో తో సన్మానించి అభినందనలు తెలియజేశారు. భీమ్ భరత్ మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి గోపాలకృష్ణ కృషి చేయాలని మండల అభివృద్ధికి సమిష్టి గా పనిచేయాలని ఆకాంక్షించారు నూతన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కుమ్మరిగూడ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు డెక్క అంజన్న నాయకులు. పాల్గొని గోపాలకృష్ణకు అభినందనలు తెలిపారు నూతన బాధ్యతలతో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

# విజయవంతంగా కామారెడ్డి నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏల అభినందన సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ మరియు డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని, ఇప్పటివరకు 80% పూర్తి చేసిన బీఎల్ఏలు మరియు పార్టీ శ్రేణులను అభినందించారు. అదేవిధంగా, మిగిలిన 20% పనిని కూడా త్వరితగతిన పూర్తి చేసి 100% లక్ష్యాన్ని సాధించేలా ప్రతి బీఎల్ఏ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి, నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐరేనీ సందీప్, మండలాధ్యక్షులు, రాజా గౌడ్, నవసిలాల్ నాయక్, నరేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, ఆశ బోయిన శ్రీనివాస్,పాత రాజు, అంకం కృష్ణారావు, పండ్ల రాజు, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, యాదవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ విజిట్ లో భాగంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఫీల్డ్ విజిట్ లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆర్టిఏ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ అధికారులను, సిబ్బంది నీ ఉద్దేశించి తగిన సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. కార్యాలయం అంతటా పరిశీలించి ఆవరణ లో మొక్క నీ నాటారు. ఈ కార్యక్రమం లో అధికారులు డిటిఓ సంతోష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ఏవో నజీర్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా శనివారపు పల్లకి సేవ

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ జులై 01**




షాద్‌నగర్, ఆగస్టు 1: పవిత్ర శనివారం సందర్భంగా షాద్‌నగర్‌లోని చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారికి నిర్వహించిన పల్లకి సేవ అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ వేడుకకు స్థానిక భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం ప్రత్యేక పూజలందించి, ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తిని సుందరంగా అలంకరించిన పల్లకిపై కొలువుదీర్చి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. భక్తుల హనుమాన్ చాలీసా పఠనాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్, సామాజిక కార్యకర్త నీల రవీందర్, సిగపాక లక్ష్మయ్య, మల్లిపెద్ది శ్రీనివాస్ (పొట్టు), డాక్టర్ మల్లప్ప, వసంతరావు, మురళి తదితరులు మరియు భక్తులుగా విచ్చేసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. కార్యంతరంభంలో భాగంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పల్లకి సేవను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్ ప్రక్రియ గడువు పొడిగింపు

**- కాంగ్రెస్ పార్టీ సర్ కన్వీనర్ కరణము పురుషోత్తం రావు**

**- ఆగస్టు 10 వరకు ఓటరు నమోదు చేసుకునే అవకాశం**

**తాండూరు, ఆగస్టు 1 :**



భారత ఎన్నికల సంఘం (ఈసిఐ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ గడువును ఆగస్టు 10, 2026 వరకు పొడిగించినట్లు కాంగ్రెస్ పార్టీ సర్ కన్వీనర్ కరణము పురుషోత్తం రావు తెలిపారు. తాండూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2,52,235 ఓటర్లు గాను చనిపోయిన, ఓటర్ బదిలీ, గుర్తించని ఓట్లు తో పాటు అర్హత సాదించినవి కలుపుకొని 2,29,102 మంది ఓటర్లు అంటే 90.83 శాతం మంది సర్ ప్రక్రియలో డిజిటలైజైషన్ లో తమ ఓటు నమోదు పూర్తి చేసుకున్నారని,దీనితో పాటు మిగిలిపోయిన 23,133 ఓట్లు నేటి వరకు సర్ పక్రియలో పాల్గొనలేదని కరణము పురుషోత్తము రావు వెల్లడించారు. ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గంలోని 269 మంది బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ లు) కు ఆయన కీలక సూచనలు చేశారు. ప్రతి బిఎల్ఎ తమకు కేటాయించిన బూత్ పరిధిలో ఇంకా నమోదు చేసుకోని అర్హులైన ఓటర్లను వ్యక్తిగతంగా సంప్రదించి, అవసరమైన పత్రాలతో వారి నమోదు ప్రక్రియను గడువులోగా పూర్తి చేయించాలని కోరారు. ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి మినహాయించబడకుండా ప్రతి ఇంటిని సందర్శించి, పెండింగ్‌లో ఉన్న నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తాండూర్ నియోజకవర్గంలోని 269 మంది బిఎల్ఎలు , మండల పార్టీ , గ్రామ పార్టీ అధ్యక్షులు,సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్స్, చైర్మన్స్, పార్టీ అనుబంధ సంఘాల నాయకలు,ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు స్వచ్ఛంద సంస్థలు అందరూ సమన్వయంతో పనిచేసి 100 శాతం సర్ నమోదు లక్ష్యాన్నిసాధించి, నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని కాంగ్రెస్ పార్టీ సర్ కన్వీనర్ కరణము పురుషోత్తం రావు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన సందర్బంగా అన్నదానం

**తాండూరు, ఆగస్టు 1 :**



తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ఈ నెల ఆగస్టు 5వ తేదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అన్న ధానం చేపట్టారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

శనివారం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రి ,హైదరాబాద్ రోడ్డులోని ఏంసిహేచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి వెంట సహాయకులు, అలాగే ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఉదయం అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమం ఆగస్టు 5వ తేదీ వరకు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాతుల నాగరాజ్, కౌన్సిలర్లు బంటు వేణు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రిలో అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# తెలంగాణ రైజింగ్-2047'లో భాగస్వామ్యం అవ్వండి..

**ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టి కృషితోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి..**

**సీఎస్ఆర్ ద్వారా కీలక పాత్ర పోషించాలని కార్పొరేట్ సంస్థలకు పిలుపు..**

**సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్'లో మంత్రి శ్రీధర్ బాబు ..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) ద్వారా 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యసాధనలో భాగస్వామ్యం కావాలని కార్పొరేట్ సంస్థలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టిగా కృషి చేస్తేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ది ఇన్సిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా(ఐసీఎస్ఐ), హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న '50వ సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్'ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'తెలంగాణ రైజింగ్-2047' అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో సాకారమయ్యే అభివృద్ధి విజన్ అని వివరించారు. ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక పురోగతి సమాంతరంగా సాగేలా ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించేలా అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి, దాని ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించామన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వం పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ రంగం భాగస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎస్ఆర్ ద్వారా సమాజంలో మార్పు తెచ్చే కార్యక్రమాల అమలుకు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి ప్రతి దశలోనూ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భాగస్వామిగా, సహాయకారిగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసానిచ్చారు. ఏఐ, డేటా గవర్నెన్స్, సైబర్ భద్రత వంటి అంశాలు కార్పొరేట్ ప్రపంచంలో కొత్త సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో కంపెనీ సెక్రటరీలు కేవలం కంప్లయన్స్ నిపుణులుగా కాకుండా స్ట్రాటజిక్ బోర్డ్ అడ్వైజర్లుగా మారాల్సినఅవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు కేవలం లాభార్జనే కాకుండా సస్టైనబుల్, ఎథికల్ వ్యాపార వృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కాన్‌స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ( సీడీఎక్స్)కు నాలెడ్జ్ పార్ట్ నర్ గా ఉండేందుకు ముందుకొచ్చిన ' ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్పోరేట్ కంపెనీలు, సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఐసీఎస్ఐ ప్రతినిధులు మహదేవ్ తిరునగరి, ఎం.దామోదరన్, శిల్పా, కార్తీక్ సుమారు 750 డెలిగేట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని నకిలీ ఎరువుల విక్రయాలు

**- రోజుకొదగ్గర పట్టుబడుతున్న వైనం**

**తాండూరు, ఆగస్టు 1 :**




నకిలీ ఎరువుల విక్రయాలు ఆగడం లేదు. నకిలీ ఎరువులు విక్రయిస్తూ రోజుకొదగ్గర పట్టుబడుతున్నారు. రైతులను మోసం చేస్తూ నకిలీ ఎరువులు విక్రస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టారాజ్యాంగా వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అన్నం పెట్టే రైతన్నను మోసం చేసి నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో నకిలీ ఎరువులు అమ్ముతూ పట్టుబడిన విషయం తెలిసిందే. నిన్న తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో శివకుమార్ అనే వ్యక్తి నకిలీ ఎరువులు అమ్ముతూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఆయన వద్ద 89 నకిలీ ఎరువు బస్తాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఇలాంటి సంఘటనలు రోజు కోటి జరుగుతున్న పట్టించుకునే నాథుడు లెదన్నా విమర్శలు వస్తున్నాయి. మునుముందు జరగకుండా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. తాండూరు ప్రాంతంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలు వాడవాడలో వెలిశాయన్నారు. అన్నం పెట్టే రైతన్నకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తే పంట సాగుతో దిగుబడులు అందరికి అన్నం పెట్టే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. కొందరు వ్యాపారులు తమ లాభాల కోసం నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్ముతున్న వారి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కట్టిన చర్యలు తీసుకోవాలని బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. అదే విదంగా కొందరు వ్యాపారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. పెద్దేముల్ కు చెందిన శివకుమార్ అదే గ్రామానికి చెందిన పోల రాజు వద్ద కొనుగోలు చేసి రైతులకు విక్రయిస్తున్నట్లు తేలింది. ఇప్పటికే పోల రాజు జైల్లో ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఎక్కడి నుండి నకిలీ ఎరువులు తెచ్చి విక్రస్తున్నారు ? ఎవరు సరఫరా చేస్తున్నారు? వీరి వెంట ఎవరు ఉండి నడిపిస్తున్నారనేది తేలాల్సీ ఉంది. రైతులను మోసం చేసి నకిలీ ఎరువులు విక్రస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. నకిలీ ఎరువులు విక్రయిస్తూ పట్టుబడిన వ్యక్తులకు స్టేషన్ బేయిల్ ఇవ్వడంతో ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు దృష్టి సారించి రైతులను మోసం చేస్తూ నకిలీ ఎరువులు విక్రయించిన వారి పట్ల కట్టినంగా శిక్షించాలని రైతులు కోరుతున్నారు. పట్టుబడిన నకిలీ ఎరువుల బస్తాలు పట్టుకున్న పోలీసులుచెంగోల్ గ్రామంలో ఇంట్లో నిల్వ చేసిన నకిలీ ఎరువు బస్తాలు

# హైదర్ నగర్ బస్ స్టాప్ లో గుర్తు తెలియని వ్యక్తి శవం ..

**కూకట్ పల్లి నీలగిరి వార్త ..**



హైదర్ నగర్ లోని వసంత నగర్ బస్ స్టాప్ లో సుమారు 55 ఏళ్ల వయసు గల ఓ గుర్తుతెలియని వ్యక్తి వసంత నగర్ బస్ స్టాప్ వద్ద,మెట్రో పిల్లర్ నెంబర్ 686 కి చేరువలో మృతదేహం పడి ఉందని సమాచారం తీసుకున్న కేపిహెచ్బి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గుర్తుతెలియని వ్యక్తి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గత నెల 31న 9-30 గంటలకు ఈ విషయంపై పలువురిని ప్రశ్నించగా గత కొన్ని నెలలుగా ఇక్కడే భిక్షాటన చేస్తూ రాత్రి పూట బస్ స్టాప్ లలో పడుకునే వాడని తెలియజేయడం జరిగింది. ఈ విషయంలో కెపిహెచ్బి ఎస్హెచ్ఓ ఆదేశానుసారంగా సంఘటన స్థలా నికి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తి నలుపురంగు ప్యాంటు వేసుకొని చలనం లేకుండా పడి ఉన్నాడని తెలియడంతో వెంటనే అతని 108 అంబులెన్స్ కు సమాచారం తెలుపగా అంబులెన్స్ వారు వచ్చి చెక్ చేసి చూడగా అతను అంతకు ముందే మృతి చెంది ఉంటాడని నిర్ధారించారు. అయితే ఈ వ్యక్తి ఆహారం లేక కానీ అనారోగ్యం కారణం వల్ల కానీ మృతి చెంది ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతని శరీరంపై ఎలాంటి గాయాలు లేకపోవడం వల్ల నిజంగానే ఆకలితో కానీ అనారోగ్య కార ణాలవల్ల మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కెపిహెచ్బి పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 970/ 2026 అండర్ సెక్షన్ 194 బిఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు చేసుకుని ద ర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. గుర్తుతెలియని వ్యక్తిని స్నేహితులు గాని,బంధుమిత్రులు గాని ఎవరైనా ఉన్న తెలుసుకోవాలనుకుంటే ఉంచుకోవాలని ఉన్నట్ల యితే నేరుగా కేపిహెచ్బి పోలీస్ స్టేషన్లో వచ్చి సంప్రదించాల్సిందిగా ఎస్సై వెంకటేశ్ తెలియజేశారు.

# వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన వైద్య చికిత్స.

**డాక్టర్ల బృందం క్యాన్సర్ గడ్డ విజయవంతంగా తొలగింపు.**

**తాండూరు,ఆగస్టు 1 :**



వినాయక సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని నిరూపించారు. అరుదైన కేసుగా వచ్చిన ఒక క్యాన్సర్ గడ్డను ఆసుపత్రి డాక్టర్ల బృందం అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించింది. ఆసుపత్రి వర్గాల సమాచారం ప్రకారం, గత కొంత కాలంగా తీవ్ర అసౌకర్యంతో బాధపడుతున్న తాండూరు పట్టణానికి చెందిన శశికళ ఇక్కడికి వచ్చారు. పరీక్షల్లో శరీరంలోని కీలక భాగానికి దగ్గరగా పెరిగిన క్యాన్సర్ గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఇది సాధారణ శస్త్రచికిత్సకు వీలులేని కేసు కావడంతో ఆసుపత్రి ప్రసూతి, గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులు డా. అమృత్, క్యాన్సర్ సర్జరీ వైద్యులు అర్జున్అనస్థీషియా వైద్యులు హరీష్,డాక్టర్ అర్జున్ కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. గంటల పాటు సాగిన ఆపరేషన్ లో ఆధునిక సాంకేతిక పరికరాల సహాయంతో 10.6కేజీ ల గడ్డను పూర్తిగా తొలగించినట్లు ప్రధాన సర్జన్ తెలిపారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ విజయవంతమైన చికిత్స పట్ల స్థానికులు మరియు రోగి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అత్యాధునిక వసతులతో, నిపుణులైన డాక్టర్లతో వినాయక మల్టీ స్పెషల్ సూపర్ ఆసుపత్రి ఇలాంటి అరుదైన కేసులను కూడా సమర్థంగా నిర్వహిస్తోందని వారు అన్నారు. ఆసుపత్రి సీఈఓ వర్మ ప్రశాంతి మాట్లాడుతూ రోగులకు సకాలంలో, నాణ్యమైన చికిత్స అందించడమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లను మరింత విజయవంతంగా చేస్తామని చెప్పారు. వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 24గంటలు ఎడురోజుల పాటు సేవలు కొనసాగుత యన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా అత్యాధునిక వైద్యం అందాలని తమ ఉద్యేశమన్నారు. అందుకోసమే తాండూరులో వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించామని వెల్లడించారు. ఆధునిక టెక్నాలజీతో అన్ని వైద్య సేవలు ఒకే చోట ఉన్నాయని వివరించారు. క్యాన్సర్ గడ్డ తొలగించిన డాక్టర్లుఆసుపత్రి సి ఈ ఓ ప్రశాంతి

# కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి గా దయాకర్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**



రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా విభాగంలో రాయదుర్గం గ్రామానికి చెందిన దయాకర్ ముదిరాజ్ ను ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు. తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేస్తూ, రైతుల సంక్షేమం మరియు పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

# కీ.శే.పట్నం రుక్కమ్మ కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు, ఆగస్టు 1**



: మాతృ వియోగానికి గురైన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ చిత్రపటానికి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శనివారం షాబాద్ లోని ఇంటికి వెళ్లి పట్నం మహేందర్ రెడ్డి తో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి లకు సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, విజయ్ కోట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు. పట్నం రుక్కమ్మ నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

# ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 314 మంది చిన్నారులకు విముక్తి.

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




ఆపరేషన్ ముస్కాన్ –శ×× ద్వారా 314 మంది చిన్నారులను పని నుండి విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ తెలిపారు. ఇందుకు సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ గత నెల జులై 1వ తారీకు నుండి నిన్నటి రోజు వరకు చేపట్టిన 'ఆపరేషన్ ముస్కాన్–శ××' కార్యక్రమం ద్వారా మొత్తం 314 మంది చిన్నారులను రక్షించబడ్డారని. ఇందులో 269 మంది బాలురు, 45 మంది బాలికలు ఉన్నారని. ఈ ఆపరేషన్ ముస్కాన్ –శ×× ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిబంధనల ప్రకారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ఇటుక బట్టిలలో, ప్రమాదకర ప్రాంతాల్లో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధి లోని (9) సబ్ డివిజన్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేసి, ఆ టీమ్స్ కు ఇంచార్జిగా (9) ూ×ం (36) మంది సిబ్బందిని నియమించి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ సిబ్బందితో పాటు వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాలకు చెందిన బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, షేర్, స్కోప్, ఖీవీవీ ూూూ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది సహకారంతో బాల కార్మికులుగా మగ్గుతున్న 226 మందిని, బడి మానేసిన (డ్రాపౌట్స్) 85 మందిని, సురక్షితంగా ఆపరేషన్ ముస్కాన్ –శ×× టీం రక్షించి, వీరిని వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ముందు హాజరు పరిచి, పిల్లలకు మరియు వారు తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించామని వీరిలో తెలంగాణేతర రాష్ట్రాలైన బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్ మరియు అస్సాం రాష్ట్రాలకు చెందిన 130 మంది చిన్నారులు కూడా ఉన్నారని కమీషనర్ వివరించారు. నిబంధనలను ఉల్లంఘించి చిన్నారులతో పని చేయిస్తున్న యజమానులపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా మొత్తం 55 ఎఫ్.ఐ.ఆర్ (ఖీ×=)లు నమోదు చేసినట్లు 92 ఐఆర్ (×చీూజుజు×ూచీ =జుూూ=ూ)లు కార్మిక శాఖ అధికారులు చేత నమోదు చేపించామని, అలాగే వివిధ పోలీస్ స్టేషన్స్ లోని జనరల్ డైరీస్ లో 118 మంది పిల్లల వివరాలను నమోదు చేపించామని కమీషనర్ తెలిపినారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. “పిల్లలు బడిలో ఉండాలి కానీ పనిలో కాదు. బాల్యానికి అండగా నిలవడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవు,” అని హెచ్చరించారు. చిన్నారుల హక్కులను కాపాడటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమీషనర్ కోరారు. “పోలీస్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (ఔజణ), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ), లేబర్, మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లతో పాటు షేర్, స్కోప్, ఖీవీవీ ూూూ స్వచ్ఛంద సంస్థలు (చీ+ూం), చైల్డ్ లైన్ అధికారులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# నాలాలో గల్లంతు అయిన బాలయ్య కుటుంబానికి బి.ఆర్.ఎస్ పార్టీ 50 వేలఆర్థిక సహాయం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ నాలాలో గల్లంతు అయిన బాలయ్య పేద కుటుంబ సభ్యులకు తాత్కాలిక ఉపశమనం కోసం శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయటం జరిగినది.నాలాలో గల్లంతు అయిన వ్యక్తి జాడ 5 రోజులు అయిన తెలియలేదు.పై అధికారుల పర్యవేక్షణ లోపం. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం లోపం కనిపిస్తుంది.వెంటనే చొరవ తీసుకొని గల్లంతు అయిన వ్యక్తి ఆచూకీ కనుకొనడం,పేద కుటుంభంను ఆదుకోవాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

# నకిలీ డీఏపీ దందాపై సమగ్ర విచారణ జరిపించాలి

**సీఎం సొంత జిల్లాలోనే నకిలీల రాజ్యమా? బాధితులకు పరిహారం చెల్లించాలి: బీజేపీ నేత యు రమేష్ కుమార్**

**తాండూరు, ఆగస్టు 1**



: నల్లటి నేలలో చెమటోడ్చి బంగారాన్ని పండించే అన్నదాతల జీవితాలతో నకిలీ మాఫియా చెలగాటమాడుతోందని, సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాలోనే ఈ దందా సాగడం శోచనీయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు యు.రమేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి, తాండూరు ప్రాంతాల్లో వెలుగుచూసిన నకిలీ డీఏపీ (ణూూ) ఎరువుల కుంభకోణంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.రైతులను నమ్మించేందుకు బస్తాలపై ఏకంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించి, లోపల సున్నం, మట్టి కలిపి విక్రయిస్తున్నారని మండిపడ్డారు. రూ.వేలల్లో అప్పులు చేసి ఎరువులు కొనుగోలు చేసి అమాయక రైతులు పొలాల్లో చల్లిన తర్వాత మోసపోయామని తెలుసుకుని కన్నీరుమున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న పరిగిలో రూ.35 లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలు దొరకడం, ఇప్పుడు నకిలీ డీఏపీ బయటపడటం విజిలెన్స్, పోలీసు యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమన్నారు.
?ఈ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులను వదిలేసి, పోలీసులు కేవలం మధ్యవర్తులను పట్టుకుని చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ప్రధాన నిందితుల జాడ ఇప్పటివరకు దొరకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ నెట్‌వర్క్ వెనుక ఉన్న మాస్టర్ మైండ్స్‌ను బయటకు తీసి, రైతుల జీవితాలతో ఆడుకుంటున్న వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులైన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం చెల్లించాలని, నకిలీ రాయితీ ఎరువులను అమ్ముతున్న వ్యాపారుల లైసెన్సులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అగ్ని మాపక నివారణ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా సమగ్ర వెబ్‌సైట్ రూపొందించాలి.

**ఆన్‌లైన్ సేవలతో పారదర్శకత, వేగవంతమైన అనుమతులు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



అగ్ని ప్రమాదాల నివారణ, అగ్నిమాపక సేవలకు సంబంధించిన అన్ని సేవలను ప్రజలకు ఒకే వేదికపై సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి సమగ్ర సమాచారంతో కూడిన ఆధునిక వెబ్‌సైట్‌ను రూపొందించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.శనివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో అగ్నిమాపక నివారణ (ఫైర్ ప్రివెన్షన్ వింగ్) విభాగానికి సంబంధించిన వెబ్‌సైట్ రూపకల్పనపై నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను కమిషనర్ పరిశీలించారు. ప్రజలకు సులభంగా ఉపయోగపడేలా, అత్యాధునిక సాంకేతికతతో వెబ్‌సైట్‌ను రూపకల్పన చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఫైర్ ప్రివెన్షన్ వింగ్‌కు సంబంధించిన ఎన్ఓసీల జారీ, వివిధ అనుమతులు, దరఖాస్తుల స్వీకరణ, సేవల స్థితి (స్టేటస్) ట్రాకింగ్, అవసరమైన మార్గదర్శకాలు, అగ్ని ప్రమాదాల నివారణ సూచనలు, అత్యవసర సంప్రదింపు వివరాలు తదితర అన్ని సేవలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకమైన, వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ వెబ్‌సైట్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సులభమైన వినియోగ విధానంతో పాటు అన్ని వివరాలు సమగ్రంగా పొందుపరిచేలా వెబ్‌సైట్‌ను రూపొందించాలని సూచించారు.హైడ్రా వెబ్‌సైట్ రూపకల్పనలో పనిచేసిన సాంకేతిక నిపుణుల సహకారంతో అత్యుత్తమ ప్రమాణాలతో వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ వెబ్‌సైట్ ద్వారా అగ్నిమాపక సేవల నిర్వహణ మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా మారడంతో పాటు ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు.
ఈ సమావేశంలో డివిజనల్ ఫైర్ ఆఫీసర్ (డీఎఫ్ఓ) శంకర్ లింగం, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజేశ్వర్ రావు, ఐటీ మేనేజర్ రమేష్, సాంకేతిక నిపుణుడు వంశీకృష్ణతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నియామక పత్రం అందించిన. మండల ఇన్చార్జ్ దాసరి సుధాకర్ మాదిగ

**నవాబుపేట్ మండలం.చిట్టిగిద్ద గ్రామం చిట్టిగిద్ద ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా. టి ప్రేమ్ కుమార్ మాదిగ**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



నవాబుపేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల ఇన్చార్జి దాసరి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని నియమించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా టి ప్రేమ్ కుమార్ మాదిగ. అధికార ప్రతినిధిగా నరేందర్ మాదిగ. ఉపాధ్యక్షులు దయాకర్. సురేష్ మాదిగ. ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ. కార్యదర్శి సుధాకర్ ప్రేమ్ మాదిగ. కోశాధికారి దయాకర్ ప్రచార కార్యదర్శి దయాకర్ కార్యవర్గ సభ్యులు. చెంద్ర శేఖర్ మల్లేశం కిషోర్ శివరాజ్ నవీన్ సలహా దారులు రాజు దయానంద్ చెంద్రయ్య నర్సింలు అనంత్తయ్య ఎన్నుకోవడం జరిగింది.సీనియర్ నాయకులు శేఖర్ రాంచేందర్ నగేష్ అనంతరం మండల ఇంచార్జ్ దాసరి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు పోరాడి తమ హక్కులను సాధించుకున్నారని వాటిని నేటి యువత విద్య. ఉద్యోగాల్లో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో మాదిగలు ఆర్థికంగా రాజకీయంగా ఉన్నత స్థాయిలోకి రావాలని అన్నారు అందుకు మాదిగలు సంఘటితం కావాలని ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారక శ్రీ వేణుగోపాల ఆలయంలో.

**వికాస తరంగిణి వారి శ్రీ రామహృదయము పై సదస్సు. శ్రీరాముడి ధర్మ మార్గంలో మనవాళి ఉండాలి. ఉబయ వేదాంత పండితులు సముద్రాల.శఠగోపాలాచార్యులు పిలుపు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



శనివారం స్థానిక ద్వారక పేట శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర ఆలయంలో శ్రీ రామహృదయ 4 వ రోజు సత్సంగ్ వికాస తరంగిణి వారి సదస్సులో ఉ వే పండితులు సముద్రాల శఠగోపాలాచార్యులు మాట్లాడు తు శ్రీరామ చంద్ర మూర్తి లంక మార్గం వెళుతున్న క్రమంలో అంజనేయుడు వారి పరివారము రెండు మూడు రాళ్ళను నీళ్లలో వేస్తే అవి అటు ఇటుగా పోయేవి అపుడు ఆచంచలమైన భక్తితో విశ్వాసంతో చేతిలో రాళ్లు తీసుకొని దైవానమాన్ని స్మరిస్తూ అదే శ్రీరామ శ్రీరామ అని స్మరిస్తూ సముద్రంలో వేయగానే ఒకటి కొకటి దగ్గరగా ఆంటీపెట్టుకొని విడిపోకుండా గట్టిగ ఉండి వారధి నిర్మాణం జరగింది, అంటే విశ్వాసంతో భగవన్నామము తో నువ్వు ఏ పని చేసిన మంగళకారమౌతాయాని శుభాలు కలుగుతాయని, స్నానం చేసి అన్నం వండుతే దైవ భోజనం స్నానం చేయకుండా వండితే రాక్షస భోజనం అని అట్లాగే ఆ రాళ్లు కూడా జీవం లేని రాళ్లు అవి కూడా హనుమంతుడి శ్రీరామ భక్తికి రాల్లు కూడా అతుక్కొని వారాది నిర్మానమునకు సహకరించాయి, అట్లాగే జగదాచార్య శ్రీ చిన్న జీయర్ స్వామి వారుకూడా భక్తితో శ్రీరామ హృదయ కళశము రెండు బియ్యం గింజలు వేసి హృదయానికి అట్టి కళాశాన్ని హత్తుకొని మీ జీవితం సుఖమయంగా ఉండాలని ప్రజలు బాగుండాలని వారి తిరునక్ష త్ర సందర్భంగా ఇంటి సంఖల్పము చేపట్టారు ఈ రోజుల్లో మసిపూసి మారేడు కాయ చేస్తారు అనేది నాణుడి కూడా వివరించారు నిజం దాచిపెట్టి, తప్పును ఒప్పుగా కప్పిపుచ్చుతూ, ఒక విషయాన్ని రంగులద్ది వేరేలా నమ్మించడాన్ని లేదా మోసం చేయడాన్ని “మసిపూసి మారేడుకాయ చేయడం”. అనేది ఈ మధ్య మనుషుల్లో ఉన్నారని వాళ్ళతో జాగ్రత్త అని సభనుద్దేశించి చెప్పారు, లక్ష్మనుడి అన్నయ్య శ్రీరాముడు ఇద్దరు అన్నదమ్ములు కానీ అడవులకి తమ్ముడు లక్ష్మనుడు రావడానికి ప్రధాన కారణం శ్రీరాముడు ధర్మపాలన గుణవంతుడు సత్యావంతుడు అతడికి సేవ జేయడంవల్ల నాకు ఉత్తమం అని అన్నదమ్ములు కన్నా అతని గుణానికి నేను సేవ చేస్తున్నానని ఒక కథలో వింటాం, శ్రీరాముడిలా ధర్మ మార్గంలో మానవాలి ఉండాలని అధర్మం వల్ల నష్టం ఉందని, శ్రీ రామ హృదయ కళశ సస్తంగ్ వేడుకలు వికాస తరంగిణి కార్యకర్తల సేవలు మరువలేనివని అందరికి మంగళశాషనాలు చెప్పారు అనంతరం భక్తులు బియ్యం కళశములో స్పర్శించి పోసి జీయర్ మంగళం తో తీర్ధ ప్రసాధ వితరణ, జరిగింది, చివరగా ఇటీవల నాయాధికారి గా నియామకం ఐనా దాస్యం. రంగనాధస్వామి కి షాలువా తో సన్మానం చేశారు.. సాయంత్రం దాసరిపల్లి హనుమాన్ ఆలయంలో గ్రామం భక్తుల తో శ్రీవైష్ణవ అర్చక స్వామి ముదుంబై రామానుజా చార్య, వారి ఆధ్వర్యంలో సత్సంగ్ నిర్వహించడం జరిగింది.

# పెద్ది స్వప్నను పరామర్శించిన.

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిన్న పరమపదించగా, శనివారం వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య నల్లబెల్లిలోని వారి స్వగృహానికి చేరుకుని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రధాన ప్రాజెక్టుల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత, అమలు తీరును ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా వరంగల్‌లోని పోతన రోడ్డులో కొనసాగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను పరిశీలించి, పనుల వేగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు. పోతన స్మశానవాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసి, అన్ని సౌకర్యాలను ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.
తదుపరి జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న నూతన పరిపాలన భవనం పనులతో పాటు అత్యాధునిక స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ రెండు ప్రాజెక్టులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పోతననగర్‌లోని ఆధునాతన యాంత్రీకృత ధోబీఘాట్‌ను పరిశీలించారు.
త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి నిర్వహణ తీరును సమీక్షించారు. స్టేడియంలో అవసరమైన చిన్నచిన్న మరమ్మతులు వెంటనే చేపట్టి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రీడాకారులకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
అనంతరం పద్మాక్షి రోడ్డులో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించి, నగరంలో పరిశుభ్రతను మరింత సమర్థవంతంగా నిర్వహించేలా పలు సూచనలు చేశారు. చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించిన చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజేశ్వర్, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పెండ్యాల అనిల్ కుమార్ నియామకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మాదిగ లాయర్స్ ఫెడరేషన్ (మీఖీ) వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా న్యాయవాది పెండ్యాల అనిల్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని విద్యుత్ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమక్షంలో కొత్త కమిటీలను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వి.వి. రత్నం, రాష్ట్ర అధ్యక్షుడు వీరేష్, బార్ కౌన్సిల్ సభ్యుడు బైరపాక జయకర్, సీనియర్ న్యాయవాదులు కొంగర పూర్ణచందర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన పెండ్యాల అనిల్ కుమార్, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనల మేరకు సంస్థ బలోపేతానికి, న్యాయవాదుల సంక్షేమం మరియు అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి న్యాయవాదికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సమయం లేదు.. కూల్చాల్సిందే!'

బాధితుల వేడికే చెవినివ్వని అధికారులు.. భారీ

పోలీసు బందోబస్తులో కూల్చివేతలు

పరిహారంపై స్పష్టత లేకుండానే ఇళ్లు, దుకాణాల నేలమట్టం.. ముదిగొండలో ఉద్రిక్తత

ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 1:




"రెండు రోజులు గడువు ఇవ్వండి.. సామాను సర్దుకుంటాం" అంటూ బాధితులు వేడుకున్నా అధికారులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. "సమయం లేదు.. ఇప్పుడే కూల్చాలి" అంటూ భారీ పోలీసు బందోబస్తు మధ్య బుల్డోజర్లను రంగంలోకి దించి నిర్మాణాలను నేలమట్టం చేశారు. ముదిగొండ బస్టాండ్ సెంటర్ నుంచి సువర్ణాపురం వరకు వల్లభి రోడ్డు విస్తరణ పనుల్లో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.
రెండేళ్లుగా సాగుతున్న రోడ్డు విస్తరణలో భాగంగా అనేక ఇళ్లు, వాణిజ్య సముదాయాలు తొలగించాల్సి ఉండగా, గతంలో బాధితుల అభ్యంతరాలు, కోర్టు కేసుల కారణంగా పనులు పలుమార్లు నిలిచిపోయాయి. అయితే శుక్రవారం అర్ధరాత్రి బుల్డోజర్లను తీసుకొచ్చిన అధికారులు, తెల్లవారుజామున భారీ పోలీసు బందోబస్తుతో మార్కింగ్ పూర్తి చేసి కూల్చివేతలకు సిద్ధమయ్యారు.
గతంలో 70 అడుగుల మేర మాత్రమే రహదారి విస్తరణ ఉంటుందని చెప్పి, ఇప్పుడు 80 అడుగుల వరకు మార్కింగ్ చేయడాన్ని బాధితులు తీవ్రంగా ప్రశ్నించారు. "పరిహారం ఇవ్వకుండా ఇళ్లు ఎలా కూలుస్తారు?" అని నిలదీశారు. దీనికి అధికారులు "మా వద్ద ఉన్న ఉత్తర్వుల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ భూమిలో ఉన్న నిర్మాణాలకు గడువు అవసరం లేదు. వెంటనే ఖాళీ చేయాలి" అని స్పష్టం చేశారుదీంతో అక్కడ తీవ్ర వాగ్వాదం నెలకొంది. చివరకు పోలీసులు బాధితులను అడ్డుకోగా, బుల్డోజర్లు వరుసగా ఇళ్లు, దుకాణాలను కూల్చివేశాయి. కళ్లముందే నివాసాలు కూలిపోతుండటంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చేతికి చిక్కిన సామాన్లను బయటకు తీసి భద్రపరుచుకోగా, దుకాణదారులు ట్రాక్టర్లలో సరుకులను తరలించారు. అభివృద్ధికి తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే పరిహారంపై ఎలాంటి హామీ లేకుండానే కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం పరిహారం అంశంపై స్పష్టత ఇవ్వకుండా కూల్చివేతలను కొనసాగించారు.

# రైల్వే కార్మికుల హక్కుల కోసం మజ్దూర్ యూనియన్ నిరంతరం పోరాటం.

జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు యుగంధర్ యాదవ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ యాదవ్ జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియామకం అయిన సందర్భంగా మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో యుగంధర్ యాదవ్ కి ఘనంగా సన్మానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అయన కార్మికులతో పలు సమస్యలపైన చర్చించారు ఈ సందర్భంగా జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ యాదవ్ మాట్లాడుతూ రైల్వే కార్మికుల హక్కుల కోసం మజ్దూర్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు కార్మికుల అంత మజ్దూర్ యూనియన్ కు అండగా నిలవాలని కోరారు తనకు ఈ పదవికి ఎంపిక చేసిన జోనల్ అధ్యక్షులు కామ్రేడ్ కాల్వ శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శంకర్ రావు సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్ లకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ అసిస్టెంట్ సెక్రెటరీ రాజేష్, సురేష్, వైస్ చైర్మన్ సుధాకర్, రవీందర్,సిసియాస్ డెలిగేట్ సుధాకర్ యూత్ లీడర్స్ భాస్కర్,రాజేష్, చారి, కుండే రమేష్, అనిల్, శ్రీనివాస్, పాషా, సంపత్ రాజ్, కూమర్ తదితరులు పాల్గొన్నారు

## కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట డివిజన్ గ్రంథాలయాలను సందర్శించిన.

వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.

వరంగల్ బ్యూరో నీ దగ్గరికి వార్త



కొండా దంపతుల ఆదేశం మేరకు శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ జిల్లాలోని గ్రామ గ్రంథాలయాలు కరీమాబాద్, ఎస్ ఆర్ ఆర్ తోట సందర్శించనైనది, ఈ సందర్భంగా కరీమాబాద్ గ్రంథాలయ బిల్డింగ్ ను యువజన కళా నిలయం పరపతి సంఘం వారు గ్రంథాలయానికి ఉచితంగా ఇచ్చారు. పరపతి సంఘం వారి బిల్డింగ్ జిల్లా గ్రంథాలయ సంస్థకు అప్పగించాలని సంఘం వారిని కోరటం జరిగింది అనంతరం మరియు 32వ డివిజనోలోని ఎస్ ఆర్ ఆర్ తోటలోని నూతన గ్రంథాలయ భవనా -ను సందరించనైనది. కొండా దంపతుల సహకారం తో గ్రామ గ్రంథాలయ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని హామి ఇచ్చారు. 32వ డివిజన్ మాజీ కార్పోరేటరు పుల్ల పద్మ రవి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ పటేల్, కాంగ్రెసునాయకులు బత్తిని రంజిత్, బండి రాజమణి, నాగపురి సంజయ్ బాబు రాజేష్, కరీమాబాద్ డివిజన్ అధ్యక్షులు ఇనాయక్ అక్తర్ ,బత్తిని అకిల , పాల కుమారస్వామి, శ్రీశైలం, గ్రంథాలయన సంస్థ కార్యదర్శిౣా. బుగ్గారెడ్డి. 1, చిన్నబాబు, పాఠకులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలే అజెండా.. సేవలే లక్ష్యం

చందూరుకు 100 పడకల ఆస్పత్రి కోసం భాస్కర్ డిమాండ్

పక్షవాత బాధితులకు సొంత ఖర్చులతో బెంగళూరులో చికిత్స

ప్రజా సమస్యలపై ఆరా..

చందూరు: నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 01:



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్న ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ శనివారం చందూరు, గట్టుప్పల్ మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా చందూరు ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఆయన, వైద్యాధికారి డా. మాసరాజుతో మాట్లాడి ఆస్పత్రిలోని మౌలిక వసతులు, వైద్య సేవలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ప్రజలకు విద్యా వైద్యం సకాలంలో అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేశామని అన్నారు. ఈ ఫౌండేషన్ ఏ ఒక్కరికి వ్యతిరేకం కాదని ఫౌండేషన్ ద్వారా తన వంతుగా ప్రజలకు సేవ చేయాలని ఆలోచించడంతో మాత్రమే ఉన్నానని తెలిపారు. విద్యార్థుల కోసం తరగతి గదులు నిర్మించామని, విద్యార్థులకు రవాణా సౌకర్యం లేని చోట ఉచిత బస్సులు ఏర్పాటు చేసేమని తెలిపారు. ఇప్పుడు వైద్యం కోసం పనిచేస్తామని ఆయన అన్నారు. చందూరు ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించినది కావున శిథిలావస్థకు చేరి పైపుచ్చులు ఊడుతున్నాయని అన్నారు. ఈ ఆస్పత్రిని చూసి రోగులు రావాలంటే భయంతో బిక్కుబిక్కుమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 50 వేల జనాభా ఉన్న చందూరు మండలం, మున్సిపాలిటీ మౌలిక సదుపాయాలతో కూడిన ఆసుపత్రి లేకపోవడం బాధాకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చందూరు పట్టణ కేంద్రంలో వంద పడకలతో కూడిన నూతన ఆసుపత్రిని నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంతవరకు ఈ దవఖానాను వేరే చోటకు మార్చాలని,ఆసుపత్రికి నిర్వహణకు, ప్రజలకు అవసరం ఉన్నా మౌనిక సదుపాయాలను తన వంతు వెంటనే సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ పెద్ద సమస్య వచ్చినా నల్లగొండలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళవలసి వస్తుందని అన్నారు.స్త్రీల కోసం గైనకాలజిస్ట్ డాక్టర్ ఏర్పాటు చేయాలిముఖ్యంగా మహిళలకు, బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు గైనకాలజిస్ట్ డాక్టర్ను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, దీనికి సంబంధించి జిల్లా వైద్యాధికారి నీ ఫోన్లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా మా ఫౌండేషన్ ద్వారా అందించడానికి సిద్ధంగా ఉన్నాం" అని ఆయన స్పష్టం చేశారు.అనంతరం కస్తాల గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న మాతృమూర్తి దినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆ తర్వాత గట్టుప్పల్లోని తన గెస్ట్‌హౌస్‌లో ప్రజలను కలిసి విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి తదితర అంశాలపై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి తమ ఫౌండేషన్
అండగా ఉంటుందని, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు.ఇదే సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పక్షవాత (పెరాలసిస్) బాధితులను తన సొంత ఖర్చులతో రెండు బస్సుల్లో బెంగళూరుకు తరలించి మెరుగైన వైద్యం అందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజల కష్టాల్లో భాగస్వామిగా ఉంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఇరగదిండ్ల భాస్కర్ తెలిపారు. వీరి వెంట ఫౌండేషన్ డైరెక్టర్ ఇరగ దిండ్ల అశోక్, ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, స్థానిక ప్రజలు, పరిసర గ్రామాల యువత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థులను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి.

వెంకట్రామ థియేటర్ జంక్షన్ లో బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగోల్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.విద్యార్థి లోకానికి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేవైఎం, శ్రేణుల నిరసన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ విద్యా వ్యవస్థను నమ్ముకుని, ఎంతో కష్టపడి చదువుకుంటున్న విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత బాధ్యతారాహిత్యంగా, అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ గారు తీవ్రంగా ఖండించారు. విద్యార్థులను అవమానించిన రేవంత్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి గా కొనసాగే అర్హత లేదని, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం వరంగల్ జిల్లా వెంకట్రామ థియేటర్ జంక్షన్ వద్ద వరంగల్ జిల్లా బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ తెచ్చుకుందే నిధులు, నియామకాలు, విద్యా-ఉద్యోగ అవకాశాల కోసం. ఎంతోమంది విద్యార్థుల బలిదానాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో, నేడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ రెడ్డి విద్యార్థి లోకాన్ని కించపరిచేలా మాట్లాడటం దుర్మార్గం. తెలంగాణ ఇంజనీరింగ్ విద్యార్థులను, యువతను 'క్రిమినల్ వేస్ట్' అంటూ మాట్లాడటం వారి అహంకారానికి నిదర్శనం. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ విద్యార్థులు, ఇంజనీర్లు తమ నైపుణ్యాలతో రాణిస్తూ రాష్ట్ర ఖ్యాతిని పెంచుతుంటే, సీఎం మాత్రం వారిని అవమానిస్తున్నారు.
ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను, యువతను ఏకం చేసి కాంగ్రెస్‌ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. విద్యార్థుల పక్షాన బీజేపీ, బీజేవైఎం ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా జిల్లా పదాధికారులు, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగెం పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించిన.

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి ఐపీఎస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్, ఈస్ట్ జోన్ పరిధిలోని సంగెం పోలీస్ స్టేషన్ ను శనివారం తనిఖీ చేశారు.ఈ ఉదయం సంగెం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపి వెంకటేష్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రాజగోపాల్, సంగెం ఎస్.ఐ వంశీ కృష్ణ మొక్కలను అందజేసి స్వాగతం పలికగా, సాయుధ పోలీసుల గౌరవవందనం స్వీకరించి పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటి స్టేషన్ పరిసరాలు,స్టేషన్ సిబ్బందికి సంబందించిన కిట్( పోలీస్ శాఖ సిబ్బందికి వ్యక్తిగతంగా మంజూరు చేసిన సామాగ్రి)తో పాటు స్టేషన్ కు సంబంధించిన రికార్డులు, స్టోర్ గదులను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించి శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల స్వభావం, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్. ఐని పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, బాధితునితో మర్యాదపూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. వారి సమస్యలను పూర్తిగా తెలుసుకొని చట్టబద్ధంగా, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భద్రత, భరోసా పెంపొందేలా పోలీసు అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలతో సత్సంబంధాలు
కొనసాగించాలని విధుల నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావు ఉండకూడదని, పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని సూచించారు. డయల్-100 కాల్స్‌పై వేగంగా స్పందించి సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని బాధితులకు మెరుగైన సేవలు అందించాలని
సీపీ ఆదేశించారు.సిబ్బందికి వ్యక్తిగతంగా లేదా విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ వెంకటేష్,పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం, పర్వతగిరి, ఐనవోలు ఎస్.ఐలు వంశీ కృష్ణ, ప్రవీణ్, అశోక్ కుమార్ తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 40వ డివిజన్‌లో ప్రత్యేక సవరణ జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన.

వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ నగరంలోని 40వ డివిజన్‌లో ప్రత్యేక సవరణ జాబితా (ఎస్ఐఆర్) ప్రక్రియను వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ పరిశీలించారు.
40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మీర్జా అత్తర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 18-4 బ్లాక్ పరిధిలోని పీఎస్ నం. 198లో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్నినిర్వహించారు. బీఎల్ఓ మణిమాల, బీఎల్ఏ వంగరి సురేష్ సమన్వయంతో అసంపూర్ణంగా ఉన్న నో-లింక్ ఫారాలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో తప్పకుండా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం యువజన గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుని సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తానని హామీ ఇచ్చారు. మీర్జా అత్తర్ మాట్లాడుతూ యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలనిపిలుపునిచ్చారు. ప్రజలకు ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని అఖిల్, పాల. కుమారస్వామి,తోట సతీష్ పాల్గొన్నారు. కరీమాబాద్ గ్రామ గ్రంథాలయ అధికారి జంజీరాల మహేందర్ భారత్ శ్రీశైలం, గురు ప్రసాద్, నరేందర్, హార్దిక్ తదితరులు హాజరై కార్యక్రమాన్నివిజయవంతం చేశారు. నాయకులు ప్రజలకు ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ అవసరమైన సహకారం అందించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి.

ఈవోగా ఏలుగు కృష్ణ బాధ్యతలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



వరంగల్ కరీమాబాద్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి ఈవోగా ఏలుగు కృష్ణ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి కొరకు ఆలయానికి వస్తున్న భక్తులకు సౌకర్యాలపై మరింత సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించినందుకు గాను దేవాదాయ ధర్మాదాయ శాఖకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## జనగామ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో.హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా ను మర్యాదపూర్వకంగా కలిసిన.

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం జనగామ జిల్లా ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

